W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





## ఖమ్మం

## భద్రాద్రి కొత్తగూడెం

5-3-2025




## శుభ్రతకు కొత్త మార్గదర్శకం

- నగర పౌరుల అభిప్రాయాలతో ర్యాంకుల కేటాయింపు
- ప్రతి వీధి, ప్రతి కాలనీ పరిశుభ్రతకే ప్రధాన ప్రాధాన్యత
- అధికారుల సమీక్ష - చెత్త నియంత్రణకు కొత్త చర్యలు




## రైతు పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్

- సీతారామతో గోదావరి కృష్ణా జలాలు అనుసంధానం
- వైరా ప్రాజెక్టులోకి గోదావరి జలాలు
- సస్యశ్యామలం కానున్న సాగర్ ఆయకట్టు ప్రాంతాలు
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

సీతారామ ప్రాజెక్ట్ పూర్తిచేసి కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు మరియు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాక అభివృద్ధి చేయటం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు.




## ఇంటర్ పరీక్షలకు ఏర్పాటు పూర్తి

### విద్యార్ధులు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు

ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కారేపల్లి జానియర్ కళాశాల, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్స్ విజయకుమారి, ప్రేమ్‌కుమార్‌లు తెలిపారు. బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలకు కారేపల్లి మండలంలో ఇంటర్ ప్రధమ, ద్వితీయ సంవత్సర విద్యార్ధులు 994 మంది పరీక్షలకు హాజరుకాన్నుట్లు వారు తెలిపారు.




# శైలో కాలుష్య బాధితులకు ఎమ్మెల్యే హామీ

ముగ్గురు మంత్రులతో చర్చించి శాశ్వత పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ

సింగరేణి కాలుష్యంతో ప్రాణాలు కోల్పోతున్నామని గత 23 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంబేద్కర్ నగర్ ఎస్సీ,బీసీ కాలనీవాసుల దీక్షా శిబిరాన్ని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ సందర్శించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం కాలనీ వాసులు మాట్లాడు తూ సింగరేణి శైలో బంకర్ కాలుష్యంతో తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నామని తమ పిల్లల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని సింగరేణి శైలో బంకర్ తమ ప్రాంతం నుండి తొలగించి తమను కాపా డాలని అది వీలుకాని పక్షంలో తమ కాలనీకి పునరావాసం కల్పించాలని వేడుకున్నారు.






# రైతులు నీటి వృధా చేయకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలి

## తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్

**బోనకల్, మార్చి 4, మహా:** మండల వ్యాప్తంగా రైతులు సాగు చేసిన మొక్క జొన్న, వరి పంటలకు సాగర్ నీటిని చివరి భూముల వరకు సరఫరా చేయాలని ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం తాహాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ,రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... నాగార్జునసాగర్ నీటిని సాగునీటికి,పంట పొలాలకు అందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. రెండు మూడు రోజుల్లో ఐదో విడత సాగరనీరు విడుదల చేయమన్నామని ఆ నీటిని రైతులు వ్యవసాయ అవసరాలకు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రైతులకు అంతమేర సాగునీరు అవసరం ఉందో ఇరిగేషన్,వ్యవసాయ అధికారులు గుర్తించి సాగునీరు సరఫరా చేయాలన్నారు. రైతులు సాగునీటిని వృధా చేయకుండా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మండలంలో స్థలాల క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఎన్ని వచ్చాయో పరిశీలించి అర్హతలు పొందిన దరఖాస్తులను త్వరగా గుర్తించాలన్నారు. ఈనెల 31 లోపు రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖలు క్షేత్రస్థాయిలో ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన దరఖాస్తులు పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి,మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్,ఇరిగేషన్ ఏఈలు కూరపాటి రాజేష్,ఏడుకొండలు,ఆర్ఐలు గుగులోతు లక్ష్మణ్,రమాదేవి ఉన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూడాలి

**మహా భద్రాచలం:** భద్రాచలంలో ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీగా ఉన్న భూములు రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎవరు కబ్జా చేసుకోకుండా పరిరక్షించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం నాడు చర్ల మండలంలో అధికారిక పనులలో పాల్గొని తిరిగి కొత్తగూడెం వెళుతూ భద్రాచలం అయ్యప్ప స్వామి దేవస్థానం పక్కన ఉన్న ఖాళీ స్థలమును ఆయన రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ భూమి పరిధి ఎంతవరకు ఉన్నది దానికి సంబంధించిన వివరాలు రికార్డులో ఎంతవరకు నమోదయి ఉన్నది పూర్తి వివరాలు



సేకరించాలని ఆర్డీవోకు సూచించారు. ఈ ఖాళీ స్థలంలో భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగకరమైన నిర్మాణాలు చేపట్టడానికి వెసులుబాటు ఉంటుందని అందుకు తప్పనిసరిగా దాని వివరాలు పూర్తిస్థాయిలో సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాటు పూర్తి

## విద్యార్థులు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు



**కారేపల్లి, మహా:** ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కారేపల్లి జూనియర్ కళాశాల, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్స్ విజయకుమారి, ప్రేమ్‌కుమార్‌లు తెలిపారు. బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలకు కారేపల్లి మండలంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 994 మంది పరీక్షలకు హాజరుకాన్నుట్లు వారు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 251, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 221, మోడల్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 271, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 251 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించి ఇన్విజిలేటర్స్‌కు శిక్షణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎక్జమ్ చీఫ్ సూపర్నిటెండెంట్లు ఎం.వనిత, ప్రేమ్‌కుమార్, డిపార్ట్‌మెంట్ అధికారులు కృష్ణకీర్తి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు లైన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మసున క్రిష్ణ

**కూసుమంచి, మార్చి 4, మహా:** పాలేరు విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ గా మసున క్రిష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పల్లెగూడెం లైన్మెన్ గా పనిచేస్తున్న మసున క్రిష్ణ పాలేరు లైన్ ఇన్స్పెక్టర్ బదిలీ అయ్యారు. మంగళవారం విద్యుత్ శాఖ ఏఈ తావూరియా ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ తోటి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. పల్లెగూడెం, ఖమ్మం రూరల్ పట్టణ ప్రాంతములో విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు కృషి చేశానని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరీక్షిస్తానని ఆయన అన్నారు.



# సోషల్ మీడియాలో రెచ్చగొట్టె ప్రకటనలు చేస్తే చర్యలు

**కారేపల్లి, మహా:** సోషల్ మీడియాలో రెచ్చగొట్టె ప్రకటనలు చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కారేపల్లి మండల కేంద్రంలో విభిన్న వర్గాల మధ్య భూ వివాదమై సోషల్



మీడియాలు ప్రకటనలు చేస్తున్నారు. ఈనెపథ్యంలో ఎస్సై ఎన్.రాజారాం ప్రకటన విడుదల చేశారు. మతాలు, ఆరాధ్య దైవాలను కించపరుస్తూ సామాజిక మాధ్యంలో పోస్టులు పెట్టినా, వాయిస్ రికార్డులు పెట్టినా అట్టి వారిపై శాంతిభద్రతల పరిరక్షణ ఉద్దేశంతో చర్యలు తీసుకుంటామన్నారు. పోస్టు పెట్టిన వ్యక్తుతో పాటు, గ్రూపు అడ్మిన్లపై కూడా చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు సహనంతో ఉండాలని కోరారు.

# సంతు సేవాలాల్ దిమ్మె తొలగింపుపై రాస్తారోకో



**కారేపల్లి, మహా:** కారేపల్లిలో ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ దిమ్మెను తొలగింపును నిరసిస్తూ మంగళవారం కారేపల్లిలో బంజరా గిరిజనులు రాస్తారోకో నిర్వహించారు. కారేపల్లిలో బీసీ హాస్టల్‌కు రెండేళ్ల క్రితం కేటాయించిన ప్రభుత్వ భూమిని కేటాయించారు. ఆ భూమిలో ఇటీవల బంజారా గిరిజనులు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దిమ్మెను ఏర్పాటు చేసి వేడుకను జరిపారు. దీనిపై కొందరు గ్రామస్తులు అధికారులకు పిర్యాదు చేశారు. దీంతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హాస్టల్‌కు కేటాయించిన భూమిలో దిమ్మెలను తొలగించారు. దీనిపై బంజరా గిరిజనులు అగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనలు, రాస్తారోకో దిగారు. ఈకార్యక్రమంలో అల్ ఇండియా బంజరా సేవా సంఘం నాయకులు భూక్యా రాంకిషోర్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయి బంజరా నాయకులు అజ్మీర వీరన్న, అంగోత్ ఠాకూర్, బోడ అశోక్, దారావత్ కళ్యాణ్, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ భీముడు, బానోత్ హీరాలాల్, వాంకుడోత్ గోపాల్‌నాయక్, దారావత్ వినోద్, గుగులోత్ హర్షానాయక్, అజ్మీర బిచ్చ, జర్పల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా అడిగే ప్రశ్నలు

1. రోజూ చెత్త సేకరించడానికి మీ ఇంటికి/దుకాణానికి వస్తున్నారా?
2. మీ ప్రాంతాన్ని రోజూ ఊడుస్తూ పరిశుభ్రంగా ఉంచుతున్నారా?
3. మీ ప్రాంతంలో చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయా?
4. ఇంట్లోని చెత్తను తడి, పొడిగా వేరు చేసి ఇస్తున్నారా?
5. స్వచ్ఛ ఆటోలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నారా? లేక కలిపి తీసుకెళ్తున్నారా?
6. మార్కెట్లు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత నిర్వహణపై మీ అభిప్రాయం?
7. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ కేంద్రాల గురించి మీకు తెలుసా?
8. మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచేందుకు లైసెన్స్ పొందిన ఆపరేటర్లను మాత్రమే నియమించుకోవాలని మీకు తెలుసా?
9. మీ ప్రాంతంలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపై మీరు సంతృప్తిగా ఉన్నారా?
10. పారిశుద్ధ్య సమస్యలను ఏవైనా అధికారులకు రిపోర్ట్ చేశారా? పరిష్కారం ఎలా జరిగింది?

## ఖమ్మం శుభ్రతకు ముందడుగు

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకంగా పౌరులను చైతన్యపరచేందుకు కార్యాచరణ రూపొందించింది. నగర ప్రజల సహకారం ఉంటే మాత్రమే, ఖమ్మం పరిశుభ్ర నగరంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందగలదని మున్సిపల్ అధికారులు అభిప్రాయపడ్డారు.

## మున్సిపల్ కమిషనర్ సూచనలు

స్వచ్ఛత కోసం ప్రతి పౌరుడు తమ వంతు పాత్ర పోషించాలని మున్సిపల్ కమిషనర్ పిలుపునిచ్చారు. నగర శుభ్రతలో భాగస్వామ్యం వహించేవారు మాత్రమే, ఉత్తమ నగరంగా ఖమ్మం ర్యాంక్ సాధించగలదు అని స్పష్టం చేశారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను వేరు చేసి ఇవ్వడం, చెత్తను రోడ్డుపై పడేయకుండా తగిన ఏర్పాట్లు చేయడం, నిత్యం పరిశుభ్రత పాటించడం వంటి చర్యలు నగర ర్యాంక్‌ను మెరుగుపరచడంలో సహాయపడతాయని ఆయన తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకంగా పౌరులను చైతన్యపరచేందుకు కార్యాచరణ రూపొందించింది. నగర ప్రజల సహకారం ఉంటే మాత్రమే, ఖమ్మం పరిశుభ్ర నగరంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందగలదని మున్సిపల్ అధికారులు అభిప్రాయపడ్డారు.

## పౌరుల అభిప్రాయమే కీలకం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొత్తం మార్కులలో 5% పౌరుల అభిప్రాయాల ఆధారంగా కేటాయించనున్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పౌరుల అభిప్రాయాలను సేకరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. sbmurban. org/feedback వెబ్‌సైట్ ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చు. అంతేకాకుండా, స్వచ్ఛత యాప్ ద్వారా కూడా తమ సమీక్షలను అందించవచ్చు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ శుభ్రతను మెరుగుపరిచేందుకు కొత్త కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా తడి, పొడి చెత్త వేరు చేయడం, చెత్త నిర్వహణ, ప్రతి ప్రాంతంలో పరిశుభ్రత పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.



# శుభ్రతకు కొత్త మార్గదర్శకం

- నగర పౌరుల అభిప్రాయాలతో ర్యాంకుల కేటాయింపు
- ప్రతి వీధి, ప్రతి కాలనీ పరిశుభ్రతకే ప్రధాన ప్రాధాన్యత
- అధికారుల సమీక్ష - చెత్త నియంత్రణకు కొత్త చర్యలు


**ఖమ్మం - మహా:** ఖమ్మం నగర శుభ్రతపై మరోసారి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధిక దృష్టి పెట్టింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 సమీపిస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. ఇందులో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సానిటరీ సూపర్వైజర్లు పాల్గొన్నారు. పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి సమగ్ర కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని కమిషనర్ అధికారులకు సూచించారు. పౌరుల భాగస్వామ్యంతోనే శుభ్రత లక్ష్యాలను చేరుకోవచ్చని స్పష్టం చేశారు.

### ఖమ్మం నగరపాలక సంస్థ తాజా ప్రణాళికలు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రధానంగా పౌరుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈసారి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టనుంది. ప్రతి వీధి, కాలనీ, కమర్షియల్ ఏరియాల్లో శుభ్రతను మెరుగుపరచేందుకు ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసి పని చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# ఉమ్మడి రాష్ట్రంలో ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో నడిపిన మహా నాయకుడు

**కామేపల్లి, మహా:** ఉమ్మడి రాష్ట్రంలో ఖమ్మం జిల్లాను ప్రగతి పథంలో నడిపిన మహా బహునాయకుడని నిత్యం ప్రజల్లో మమేకమై పనిచేస్తూ లంబాడోళ్ళ వెంకన్న పెరుగాన్పింది స్వర్గీయ రాంరెడ్డి వెంకట్ రెడ్డి అని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఇల్లందు శాసనసభ్యులకు కోరం కనకయ్య గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వ్యవసాయ అభివృద్ధి కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి లు అన్నారు మంగళవారం మండల పరిధిలోని కొత్త లింగాల క్రాస్ రోడ్ లోవెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ సర్పంచ్ పదవి మొదలుకొని రాష్ట్ర మంత్రిగా ప్రజలకు ఎనలేని సేవ చేసిన మహా గొప్ప నేత మన మధ్య లేకపోవడం చాలా దురదృష్టంగా భావించాలని అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామానికి రాంరెడ్డి వెంకటరెడ్డి అంటే ఒక అభిమాన నాయకుడని గుర్తు చేశారు ఆపదొచ్చిన కార్యకర్తకి ఆదుకొనడంలో ముందున్న నిస్వార్థం లేని మనిగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు వ్యవసాయ శాఖ పై ప్రత్యేక దృష్టి సాధించి ఉద్యానవన పంటలపై ఎక్కువ మక్కువ చూపించే వారిని ఎడ్ల పందెం క్రీడా పోటీలు వంటి అంశాలపై ప్రత్యేకంగా ఆకర్షించుపెట్టేవారిని ఉన్నారు అలాంటి నాయకుడు నేటి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ఆయన అడుగుజాడల్లో కొనసాగుతూ ముందుకు ప్రయాణం చేయాలని పార్టీ సిద్ధాంతాలపై కట్టుబడి ఉండి పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వాళ్ళ దుర్గ ప్రసాద్ రాంరెడ్డి శ్రీ చరణ్ రెడ్డి మానకొండ రాధా కిషోర్ ఎస్సీ సెల్ చైర్మన్ బొందయ్య యరబోలు శ్రీనివాస్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి గార్ల నాయకులు వెంకటరెడ్డి బయ్యారం నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు యువజన నాయకులు లక్ష్మణ్ మండల రాము నల్లమోతు వెంకట నరసయ్య దమ్ములపాటి సత్యం జగన్నాథరెడ్డి నంద్యాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి



**ఖమ్మం, మార్చి -04:మహా:** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, ఎంసిహెచ్, ఓపి, ఇన్ పెషెంట్ వార్డు, అవుట్ పేషేంట్ వార్డు, గుండె సంబంధిత సెంటర్, కళ్ల చిక్సిత కేంద్రం, గర్భిణీ స్త్రీల వార్డ్, మైత్రి ట్రాన్స్ క్లినిక్, మందులు, సరుకులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్-1 వార్షికోత్సవ వేడుకలు



**బోనకల్, మార్చి 4,మహా:** మధిర నియోజకవర్గంలో జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు కోరారు. ఈ విషయమై మధిర నియోజకవర్గంలో అన్ని మండలాల జర్నలిస్టు సోదరులను కలుపుకుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను కలుస్తామని తెలిపారు.మంగళవారం బోనకల్ ప్రెస్ క్లబ్ 1 వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేగల వేలాద్రి అధ్యక్షతన మొదటి వార్షికోత్సవ వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ పల్లా కొండలరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు కేకును కట్ చేసి విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పల్లా కొండలరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం మొదటిసారి ప్రారంభించి విజయవంతంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా దిగ్విజయంగా సంవత్సరకాలం పూర్తిచేసి, సభ్యులందరు ఐక్యమత్యంతో ముందుకు నడవడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ మరింత ప్రజాదారణ పొందాలని కొండలరావు ఆకాంక్షించారు,ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-జర్నలిస్టులు వార్త సేకరణ శైలిలో మార్పు అనే అంశంపై పలు సూచనలు సలహాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మందా సత్యానందం,ట్రెజరర్ షేక్ బాజీ షరీఫ్,సహాయ కార్యదర్శి యంగల గౌతం,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, ప్రెస్ క్లబ్ సభ్యులు మాగి ముఖేష్, నాగటి రాజశేఖర్,కొణతాలపల్లి నాగేశ్వరావు,సుగ్గల బ్రహ్మం,తగరం రమేష్,దారెల్లి రాకేష్ హాజరయ్యారు.

## సాగర్ జలాలతో చెరువులు నింపి పంటలను కాపాడాలి



**మధిర మార్చి 4 మహా:** సాగర్ జలాలతో చెరువులను నింపి పంటలను కాపాడాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ సమావేశం దివ్వల వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ హాజరై మాట్లాడుతూ పంట పొలాలు నీళ్లందక ఎండిపోతున్నాయని చివరి భూముల వరకు సాగర్ జలాలు అందించాలని. సాగరకు జలాలతో చెరువులన్నీ నింపాలని. రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ధాన్యం మొక్కజొన్న మిర్చి పండ్ల తోటల రైతులు సాగర్ జలాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. మిర్చికి గిట్టుబాటు ధరను క్వింటాలకు 25000రూ చొప్పున అందించాలని మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని, మిర్చిని ఆహార పంటల జాబితాలో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనువిజ్ఞప్తి చేయడం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని రైతులందరికీ రుణమాఫీ చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలని, కొత్త పెన్షన్లు విడుదల చేయాలని పెన్షన్లను 4000 రూపాయలకు పెంచాలని వికలాంగులకు 6000 రూపాయలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ శీలం నరసింహారావు దొండపాటి నాగేశ్వరరావు మందా సైదులు బట్టు పురుషోత్తం కిలారు సురేషు రచబంటి రాము పడికంటి మురళి మద్దాలా ప్రభాకర్ మరియు పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శైలో కాలుష్య బాధితులకు ఎమ్మెల్యే హామీ

### సింగరేణి కాలుష్యం నుండి రక్షించాలని గ్రామస్తుల వేడుకోలు

### ముగ్గురు మంత్రులతో చర్చించి శాశ్వత పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ




**సత్తుపల్లి, మార్చి 4: మహా:** సింగరేణి కాలుష్యంతో ప్రాణాలు కోల్పోతున్నామని గత 23 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంబేద్కర్ నగర్ ఎస్సీ,బీసీ కాలనీవాసుల దీక్షా శిబిరాన్ని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ సందర్శించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ సింగరేణి శైలో బంకర్ కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తమ పిల్లల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని సింగరేణి శైలో బంకర్ తమ ప్రాంతం నుండి తొలగించి తమను కాపాడాలని అది వీలుకాని పక్షంలో తమ కాలనీకి పునరావాసం కల్పించాలని వేడుకున్నారు. ధర్నా ప్రాంగణంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ సహకారంతో సింగరేణి యాజమాన్యం జనావాసాలకు దగ్గరగా కాలుష్యం వెదజల్లే ప్రమాదకర బంకర్ ను నిర్మించడం సింగరేణి దుశ్చర్య అని, శైలో బంకర్ కాలుష్య బాధితుల గురించి జిల్లా ముగ్గురు మంత్రులతో చర్చించి తక్షణమే శాశ్వత పరిష్కారం అందించేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. హర్షించిన కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ రవి, కమిటీ సభ్యులు మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు శ్రీను, కడారి మదీనా, పాలకుర్తి రాజు, కొండా నాగరత్నం, వాడపల్లి నాగమణి , వాడపల్లి అరుణ, పాలకుర్తి మణి బాబు, వాడపల్లి కోటేశ్వరరావు, కిష్టపాటి కోటిరెడ్డి, కొత్త సాంబయ్య, రాజని చంద్రం, ఎస్.కె జాన్ బీ,రామాల నాగమణి, తాళ్ల కమలమ్మ, పాలకుర్తి రత్తమ్మ, మారోజు నాగరాజు, పాలకుర్తి ప్రవీణ్, తాళ్ల నాగేంద్ర, బరగడ నరేంద్ర, మారోజు మారేశ్వర్ రావు, అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు




**కామేపల్లి మార్చి 4 (మహా ):** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలవద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో స్థానిక తహసిల్దార్ సుధాకర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో కార్యాలయాల వద్దకు నిత్యం పేద ప్రజలు వస్తూ ఉంటారు అందుకే వారికి ఉచితంగా సేవలందించడమే లక్ష్యంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు మండల విస్తీర్ణం పెద్దది కావున దూరం నుండి ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల వద్దకు వస్తారు వారికి దాహం తీర్చుటకునీరు అందించడం ప్రభుత్వం చర్యలు చేపట్టింది అన్నారు ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు నీరు సేవించిన తర్వాత అక్కడి నుండి గ్లాసులు తీసుకువెళ్లడం అసాంఘిక కార్యకలాపాలకు చలివేంద్రాన్ని ఆసరా తీసుకుంటే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సక్రు స్థానిక పంచాయతీ కార్యదర్శి నరసింహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

05
FOLLOW: @ANNTELUGU
5-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలి



**ఖమ్మం, మార్చి -04: మహా:** వేసవిలో వడ గాల్పుల పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఉపాధి హామీ కార్మికులకు సూచించారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో ఉపాధి హామీ కూలీలను కలిసి ముచ్చటించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న సేవలు, ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మార్పులు, తదితర అంశాలను అదనపు కలెక్టర్ వివరించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పని వేళలో మార్పులు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల మధ్య చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్



**నేలకొండపల్లి, మార్చి 4 మహా:** అంగన్వాడీ టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో హైద్రాబాద్ కు వెళ్లకుండా... స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. మిని అంగన్వాడీలకు పెంచిన వేతనాలు అమలు చేయాలని...అఫ్ గ్రేడ్ చేసిన వాటికి వసతులు కల్పించాలని తదితర డిమాండ్ల ను పరిష్కరించాలని మంగళవారం చలో హైద్రాబాద్ కార్యక్రమం ను చేపట్టారు. అంగన్వాడీ టీచర్లు తరలివెళ్లకుండా ముందస్తుగా స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉమ, కుమారి, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధక్షేత్రం ను సందర్శించిన బౌద్ధభిక్షువులు

**నేలకొండపల్లి, మార్చి 4 మహా:** స్థానిక దక్షిణ భారతదేశంలో కెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రం ను మంగళవారం బౌద్ధ భిక్షువులు సద్దా రక్కితా, బిక్షు ప్రజ్ఞానందా లు సందర్శించారు. బౌద్ధక్షేత్రం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు... దేశంలో బౌద్ధులపై రాజ్యాంగానికి విరుద్ధంగా జరుగుతున్న చర్యలను వారు ఖండించారు. హిందు, బౌద్ధ ప్రతినిధులతో గతంలో ఏర్పాటు చేసిన కమిటీలను ఇటీవల రద్దు చేసిందని అన్నారు. మహాబోధి, మహావిహార నిర్వహణ న పూర్తిగా బౌద్ధ బిక్షువులతో కూడిన కమిటి కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బౌద్ధక్షేత్రం లో జరుగుతున్న బ్రహ్మణ పూజారుల కత్రువుల ను నిషేదించాలనే అభ్యర్థునలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ప్రాచీన నిషేదించాలనే అభ్యర్థునలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ప్రాచీన బౌద్ధ కట్టడాలను పరిరక్షించి, ఆధ్మాతిక కేంద్రాలు గా అభివృద్ధిచేయాలని మరియు స్థానిక బౌద్ధులను నిర్వహణలో భాగస్వామ్యులు చేయాలని కోరారు. బౌద్ధ సంప్రాదాయాల పరిరక్షణ కు తోడ్పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు వంగూరి ఆనందరావు, వెంకట్, ఈదయ్య, వెంకన్న, కె. వెంకటేశ్వర్లు, తోళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.






# రైతు పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్

- సీతారామతో గోదావరి కృష్ణా జలాలు అనుసంధానం
- వైరా ప్రాజెక్టులోకి గోదావరి జలాలు
- సస్యశ్యామలం కానున్న సాగర్ ఆయకట్టు ప్రాంతాలు
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

**ఖమ్మం, మార్చ్ 04, మహా:** సీతారామ ప్రాజెక్ట్ పూర్తిచేసి కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు మరియు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాక అభివృద్ధి చేయటం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయడం జరిగిందని దీంతో సాగర్ ఆయకట్ట పరిధిలో రైతులు కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తుందని అన్నారు. గోదావరి నది కృష్ణా నదీ జలాల అనుసందానం కోసం ఎంతో మంది రైతులు తమ విలువైన భూములను వదులుకొని ప్రభుత్వానికి సహకరించినందుకు ఆ కాలువలో నీరు రావటం, అదే రోజు భూముల రైతుల ఖాతాల్లోకి డబ్బులు రావడం శుభసూచికమని, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం చాకచక్యంగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి అతి తొందరగా రైతాంగానికి సాగునీరు అందించడంలో, అదే రోజు భూనిర్వాసితులకు డబ్బులు వారి ఖాతాలలో జమ చేసేందకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాసు నాయక్ కి ఖమ్మం జిల్లా రైతాంగం తరపున, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.దాదాపు మూడు నియోజక వర్గాల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దగ్గరుండి పనులను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సభ్యులు , జిల్లా సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్, , మైనారిటీ సెల్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల అంజనీ కుమార్, జిల్లా సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బోయిన వేణు,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అద్యక్షులు బచ్చలికూరి నాగరాజు,గుడిపూడి వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరెడ్డి సేవలు మరవలేనివి

**నేలకొండపల్లి, మార్చి 4 మహా :** మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి సేవలు మరవలేనివి అని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పేర్కోన్నారు. రాంరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రాష్ట్రం లో ఎనలేని అభివృద్ధి చేశారని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డ గొప్ప నాయ కుడు అన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు పాల్గొన్నారు.



# ఐద్వా నాయకురాలు చావా కమలమ్మ మృతి



**నెలకొండపల్లి మార్చి 24 మహా:** మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన ఐద్వా, సిపిఐ (ఎం) సీనియర్ నాయకురాలు చావా కమలమ్మ (95) సోమవారం రాత్రి మరణించారు. ఆమె గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆమె మరణ వార్త విన్న సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ కమలమ్మ భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఓ విద్యార్థీ ! పరీక్షలకు సిద్ధమేనా ?

ఓ విద్యార్థీ! పరీక్షలకు సిద్ధమేనా?
ఆసన్నమైనవి అమృత ఘడియలు
నీ చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించేందుకు
లక్ష్యసాధనకు ముందడుగు వేసేందుకు...

పరీక్షలు ఎదుర్కొనేందుకు సంసిద్ధమా?
కాలమనే మహాకావ్యాన్ని చూసుకుంటూ
చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచేందుకు
కాలాన్ని గౌరవిస్తూ ముందుకు నడువు...

ప్రతి మనిషి జీవితంలో లక్ష్యం ఉండాలి
మలుచుకోవాలి మార్గాన్ని అందంగా
వేసే ప్రతి అడుగు నిలవాలి ఇంధనంగా
పూల బాటలో చందనంగా సాగాలి నీ బ్రతుకు..

ఆశలన్నీ నిజం కావాలంటే
సూర్య చంద్రలతో కలిసి శ్రమించాలి
నిత్యం కలలుగంటూ
అందుకు తనువును మనసును నిలపాలి..

గురువనే కాలాన్ని అనుసరిస్తూ
విద్యార్థి జీవితాన్ని అభ్యసిస్తూ
చిన్నవైన పరీక్షలను ఎదుర్కొంటూ
చివరి అంచున విజయం సాధించేందుకు..

కాల పరీక్షలకు నిలబడి
స్వయంకృషితో అడుగులు వేస్తూ
చదివిన అనుభవాన్ని రంగరించుకుంటూ
ఆశల ప్రయాణం బాటసారిలా సాగించాలి..

లక్ష్యం నిర్ణయించుకుని
సవాలక్ష సమస్యలు ఎదుర్కొంటూ
ఎదురయ్యే ఆటుపోట్లను అధిగమించి
లక్ష్యసాధనలో పద్మవ్యూహాన్ని ఛేదించాలి..

సమయస్ఫూర్తిలో వేగాన్ని పెంచుతూ
ప్రశ్నలకు సమాధానం వెతుకుతూ
ప్రతి ప్రశ్నను సూక్ష్మ దృష్టితో చూస్తూ
అనుకున్న విజయాన్ని ఒడిసి పట్టాలి...

వేసే ప్రతి అడుగులన్నీ విజయం వైపే
చెక్కుచెదరని ధైర్యముతో నడుస్తూ
వ్యక్తి శక్తిగా మారిపోతూ
చరిత్రకు సాక్ష్యంగా నిలవాలి...

విద్యార్థి జీవితాన్ని మలుస్తూ
సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ
రాసే పరీక్ష వైపు దృష్టిని కేంద్రీకరిస్తే
నీ విజయం అంబరంలో సంబరం అవుతుంది..

ఓ విద్యార్థి సమయం ఆసన్నమైంది
నీ చేతిరాతకు ప్రాముఖ్యత పెరిగింది
మార్కులన్నీ నీ జీవితానికి సోపానాలు
సాధించిన స్థానం నీ లక్ష్యానికి బాణాలేగా..

ఇందులో తల్లిదండ్రుల ఆశ ఉన్నది
చదువు చెప్పిన గురువుల బాధ్యత ఉన్నది
నీ భుజాలపై సమాజపు స్వప్నం దాగుంది
అందరినీ గెలిపించే బాధ్యత నీదే సుమా..

సబ్బు నాగయ్య ప్రజాకవి
రాజుపేట గ్రామం
కూసుమంచి మండలం
ఖమ్మం జిల్లా
సెల్ :-9573996828



# రైతులకు విద్యుత్ అధికారుల భరోసా



## విద్యుత్ అధికారుల పొలం బాట
### రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు
### సమీక్షలో అధికారుల ప్రత్యేక చర్యలు

**ఖమ్మం -మహా:** రైతులకు మెరుగైన, నిరంతర విద్యుత్ సేవలు అందించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాసాచారి తెలిపారు. వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఉన్న సమస్యలను స్వయంగా గుర్తించేందుకు, అధికారులు నేరుగా పొలాలను సందర్శించి తక్షణమే పరిష్కార చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమం కింద ఇప్పటివరకు 309 పరిశీలనలు నిర్వహించామని, వాటిలో 476 వంగిన విద్యుత్ స్థంబాలను మార్పు చేసి, 590 లూజ్ లైన్లను బిగించి, 747 మధ్య స్థంబాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ల ఎర్తింగ్ పనులను పకడ్బందిగా అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పిస్తూ, వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు అమర్చితే మోటార్ల పని సామర్థ్యం పెరుగుతుందని, విద్యుత్ వినియోగం తగ్గుతుందని వివరించారు. కెపాసిటర్ల వినియోగం వల్ల లో వోల్టేజ్ సమస్యలతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల పై ఒత్తిడి తగ్గి, మోటార్లు మరింత కాలం మన్నికగా ఉంటాయని తెలిపారు.

## 115 ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తు పెంపు

రైతుల రక్షణను దృష్టిలో ఉంచుకుని, 115 ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచి ప్రమాదాలను నివారిస్తున్నట్లు పేర్కొన్నారు. అదనంగా, 808 డబుల్ ఫీడింగ్ లైన్ మార్పులు, 213 లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ సరిచేయడం పూర్తయిందని తెలిపారు. పంట కోత సమయంలో హార్వెస్టర్ల వలన సంభవించే ప్రమాదాలను నివారించేందుకు, తక్కువ ఎత్తులో ఉన్న లైన్ల స్థానంలో 9.1 మీటర్ల ఎత్తుగల స్థంబాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇది విద్యుత్ ప్రమాదాలను నివారించడంలో కీలకంగా మారుతుందని చెప్పారు. విద్యుత్ శాఖ రైతులకు నిరంతర సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, ఏ సమస్య వచ్చినా 1912 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రైతుల భద్రతే తమ లక్ష్యమని, విద్యుత్ సంబంధిత పనులు స్వయంగా చేసుకోవద్దని హెచ్చరించారు. రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ సదా కృషి చేస్తుందని, ప్రతి రైతుకు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ ప్రధాన లక్ష్యమని సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాసాచారి స్పష్టం చేశారు.

# మార్చి 6న జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం, మార్చి -04:మహా:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 6న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని వై.ఎస్.కె. ఇన్ఫో టెక్ ప్రైవేటు లిమిటెడ్ లో అసెంబ్లింగ్ ఆపరేటర్, టెక్నికల్ టీమ్ సపోర్ట్, క్వాలిటీ చెకర్స్ ఖాళీల కొరకు ఎస్.ఎస్.సి., ఐ.టి.ఐ., ఏదేని డిగ్రీ పాస్, ఫెయిల్ అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి వేతనం 16 వేలు ఉంటుందని అన్నారు. అలాగే హైదరాబాద్ లోని జి.జే. సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ ఖాళీల కొరకు ఏదేని డిగ్రీ అర్హత కలవారు దరఖాస్తు చేసుకోవాలని, వేతనం 13 వేలు ఉంటుందని అన్నారు. మొత్తం 500 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పత్యేక శిక్షణ కోర్సులు ఏర్పాటు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ



**ఖమ్మం, మార్చి -04:మహా:** నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ అక్విజిషన్ అండ్ నాలెడ్జ్ అవేర్నెస్ ఫర్ లైవ్లిహుడ్ ప్రమోషన్ (సంకల్ప్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సంకల్ప్ కార్యక్రమ అమలుకు తీసుకోవాల్సిన కార్యాచరణపై అధికారులతో అదనపు కలెక్టర్ చర్చించి, పలు సూచనలు చేశారు. కెరియర్ కౌన్సిల్ సెల్, ప్రతి కళాశాలలో నైపుణ్య శిక్షణ, స్కిల్స్ సెల్, స్కిల్ డెవలప్మెంట్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ద్వారా నైపుణ్య అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ క్రింద చేపట్టే కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ శిక్షణ నుంచి చిన్న వ్యాపారం ప్రారంభించే వరకు అవసరమైన సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

# ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన

- 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపు లక్ష్యం
- ఖమ్మం జిల్లాలో 7 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం , మార్చి- 04: మహా:** సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. విద్యా బోధనను పరిశీలించి, ఏ.ఐ. విద్యా బోధనకు అవలంబిస్తున్న పద్ధతులను తెలుసుకున్న కలెక్టర్ ఉపాధ్యా యులకు పలు సూచనలు చేశారు.




## నాగండ్ల శ్యామలమ్మకు నివాళులర్పించిన శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి, మార్చి 4, మహా:** కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగండ్ల భద్రయ్య సతీమణి నాగండ్ల శ్యామలమ్మ పార్థివ దేహానికి రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళ్ళు అర్పించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్య కారణంతో బాధపడుతున్న శ్యామలమ్మ మంగళవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జుజ్జులరావుపేట గ్రామానికి వెళ్ళి ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆమె మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కణతాల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, కొండా మహిపాల్, శేఖర్ రెడ్డి, పడిశాల వినయ్, వేముల కవి కుమార్, పాల్గొనడం జరిగింది.

## పంచాయతీ నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో




**కూసుమంచి, మార్చి 4, మహా:** కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మొక్కల పెంచే నర్సరీలను కూసుమంచి ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. మండలంలోని మునిగేపల్లి, జుజ్జులరావుపేట గ్రామంలోని పంచాయతీ నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ప్రతి మొక్కను బ్రతికించే విధంగా పని చేయాలని, రెగ్యులర్ గా నీళ్ళు పెట్టాలని సూచించారు. అనంతరం ఉపాధి హామి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్ళి పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అప్పారావు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మార్చి 11 లోపు ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు సమర్పించాలి



**ఖమ్మం, మార్చి -04:మహా:** మార్చి 11 లోపు ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా పరిశ్రమల అధికారి టి. సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి ఐదువేల రూపాయల భత్యం, ఒకేసారి 6 వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని, 12 నెలల పాటు ఇంటర్న్ షిప్ కాల వ్యవధిలో కనీసం ఆరు నెలల ఉద్యోగ శిక్షణ ఉంటుందని, వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందేందుకు వృత్తిపరమైన వాణిజ్య నెట్వర్క్ రూపొందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు ఇంటర్న్ షిప్ ఉపయోగపడుతుందని అన్నారు. 21 నుంచి 24 సంవత్సరాల వయస్సు గల యువత ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, వీరి కుటుంబంలో ఎవరు ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదని, గత సంవత్సరపు కుటుంబ సంవత్సర ఆదాయం 8 లక్షల లోపు ఉండాలని, పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిప్లొమా, డిగ్రీ చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ మార్చి 11 లోపు పూర్తి చేయాలని ఆసక్తి అర్హత కలవారు ప్మింట్రన్షిప్. ఎంసీఏ . గౌట్ . ఇన్ పోర్టులో లాగిన్ చేసి ఆసక్తి గల వివిధ రంగాలలో అవకాశాలు అన్వేషించి గరిష్టంగా ఐదు ఇంటర్న్ షిప్ లను ఎంపిక చేసుకోవచ్చని, ఇతర వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 11 6090 లో సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# అక్రమాలపై కలెక్టర్ సీరియస్

## మిర్చి కొనుగోళ్లలో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

- మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాల్సిందే
- అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు
- వ్యాపారుల దోపిడీకి తావులేకుండా చర్యలు
- మోసపోయిన రైతులకు న్యాయం
- రైతులను మోసం చేసే లైసెన్సుదారులపై రద్దు చర్యలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం - మహా:** రైతులు కష్టపడి పండించిన పంటకు గౌరవప్రదమైన ధర రావాలని, వ్యాపారుల అక్రమాలకు తావివ్వకుండా మార్కెట్‌ను కట్టడి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖమ్మం మిర్చి మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, రైతులకు న్యాయం చేయడంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు. మార్కెట్‌లో జరుగుతున్న మోసపూరిత వ్యవహారాలను గమనించిన ఆయన, వ్యాపారులు నాణ్యత పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖరీదైన నాణ్యమైన మిర్చికి తక్కువ ధర కట్టుబెట్టడం, తేమశాతం పేరుతో రైతులను మోసం చేయడం, జెండా పాట ప్రక్రియలో అవకతవకలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. రైతులను మోసం చేసే వ్యాపారులను ఉపేక్షించబోమని, తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిర్చి మార్కెట్‌ను పరిశీలన చేసిన సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్వయంగా మిర్చి తడిమి నాణ్యతను పరిశీలించారు. మంచి నాణ్యమైన మిర్చి ఉన్నా తక్కువ ధర కట్టబెట్టడం ఏ విధమైన న్యాయం అని అధికారులను ప్రశ్నించారు. వ్యాపారులు నాణ్యత ఆధారంగా ధర నిర్ణయిస్తామంటూ రైతులను మోసం చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. రైతులు తమ కష్టాన్ని వ్యాపారులకు లాభాల వేదికగా మార్చే విధంగా వ్యవస్థ పనిచేయడం సహించేది లేదని స్పష్టం చేశారు. తేమ శాతం, రంగు, నాణ్యత పేరుతో రైతులను మోసం చేయడం తీవ్రంగా పరిగణించి, ఎవరు రైతులకు అన్యాయం చేస్తే వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల కష్టానికి విలువ ఇవ్వకుండా వ్యాపారులు లాభాలను మాత్రమే చూసుకుంటే సహించేది లేదని, మార్కెట్‌లో లావాదేవీలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాల్సిందేనని స్పష్టం చేశారు.

### రైతుల ఆవేదనను పట్టించుకున్న కలెక్టర్

మిర్చి రైతులు కలెక్టర్ ముందు తమ గోడు వెల్లబోసుకున్నారు. గత కొంతకాలంగా మిర్చి ధర గణనీయంగా పడిపోయిందని, మార్కెట్‌లో జెండా పాట ప్రక్రియను వ్యాపారులు తమ లాభాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. తాము ఎంత మంచి నాణ్యతతో మిర్చి తీసుకొచ్చినా, వ్యాపారులు సామూహికంగా ధరను పడిపోయేలా ప్రవర్తిస్తున్నారని, మోసపో తున్నామని వాపోయారు. రైతులు చెప్పిన అంశాలను తీవ్రంగా పరిగణించిన కలెక్టర్, "రైతుల కష్టాన్ని వ్యాపారులు ఆసరాగా చేసుకుని దోచుకుంటే చూస్తూ ఊరుకోం. ఇకపై ప్రతి బస్తా న్యాయమైన ధరకు కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం" అని స్పష్టమైన హామీ ఇచ్చారు.

మహా పత్రిక
ANN తెలుగు




# ఎస్ఆర్ కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

## విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకం

**ఖమ్మం-మహా:** ఖమ్మం నగరంలోని ప్రఖ్యాత ఎస్.ఆర్ కళాశాల హాస్టల్‌లో ఆహార విషబాధ కలకలం రేపింది. ఆరుగురు ఇంటర్మీడియట్ విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై, వాంతులు, విరేచనాలతో బాధపడటంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో స్పష్టత లేకపోవడంతో తల్లిదండ్రుల ఆందోళన మరింత పెరిగింది.

### విద్యార్థులపై పెరిగిన మానసిక ఒత్తిడి

ఇంటర్మీడియట్ పరీక్షలు రేపటి నుంచి ప్రారంభం కానుండగా, ఇలాంటి ప్రమాదకర ఘటన చోటుచేసుకోవడం విద్యార్థులకు తీవ్ర మానసిక ఒత్తిడిని కలిగిస్తోంది. ఇప్పటికే పరీక్షల ఒత్తిడిలో ఉన్న విద్యార్థులు, ఇప్పుడు ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండటం ఆందోళన కలిగించే అంశంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తుపై ఈ ఘటన ప్రభావం చూపే అవకాశముందని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు.

### విద్యార్థులకు గోప్యంగా చికిత్స - అసలు నిజం దాచేస్తున్నాయా?

విద్యార్థులు అస్వస్థతకు గురైన తర్వాత కళాశాల యాజమాన్యం వారిని గుట్టుచప్పుడు కాకుండా ఆస్పత్రికి తరలించినట్టు సమాచా రం. విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తి స్థాయిలో సమాచారం అందించకుండా, గోప్యత పాటిం చడం పలు అనుమానాలకు తావిస్తోంది. కళాశాల యాజమాన్యం తమ తప్పులను కప్పిపుచ్చు కోవడానికి విద్యార్థులను బలిపశువులుగా మారుస్తున్నదా? అనే ప్రశ్నలు ఉత్పన్నంచాయి.

### హాస్టల్ భోజనం నాణ్యతపై అనుమానాలు.. విచారణ అవసరం

హాస్టల్ భోజనం కారణంగానే విద్యార్థులకు అస్వస్థత కలిగిందా? లేదా ఇతర కారణాలున్నాయా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. గతంలోనూ హాస్టల్ భోజనం నాణ్యతపై పలు ఫిర్యాదులు వచ్చినప్పటికీ, చర్యలు తీసుకున్నట్టుగా ఎలాంటి సమాచారం లేదు. విద్యార్థుల ఆరోగ్య భద్రతను నిర్లక్ష్యం చేసిన కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### మీడియా ఎదుట నాటకం - హాస్టల్

యాజమాన్యం తీరుపై విమర్శలు ఈ ఘటన వెలుగులోకి రాగానే కళాశాల యాజమాన్యం మీడియాకు తప్పుడు సమాచారం అందించేందుకు ప్రయత్నించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు హాస్టల్ భోజనమే కారణమని అనుమానం వ్యక్తమవుతున్న తరుణంలో, విద్యార్థులతో బలవంతంగా 'బయటి భోజనం వల్లే' పాయిజన్ అయిందని చెప్పించే ప్రయత్నం చేయడం నైతికంగా తప్పని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### విద్యా శాఖ తక్షణమే జోక్యం చేసుకోవాలన్న డిమాండ్

ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని, విద్యార్థుల ఆరోగ్యానికి న్యాయం చేయాలని తల్లిదండ్రులు, విద్యార్థుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యా శాఖ, ఆరోగ్య శాఖలు ఈ వ్యవహారంపై దృష్టి పెట్టాలని, హాస్టల్ భోజనం నాణ్యతపై పూర్తిస్థాయి పరిశీలన జరిపించాలని వారు కోరుతున్నారు. విద్యార్థుల భద్రతకు హాని కలిగించిన కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సమాజంలోని ప్రతి వర్గం డిమాండ్ చేస్తోంది.

## శాంతియుత వాతావరణంలో జాతర నిర్వహించాలి

**కామేపల్లి మార్చి 4 (మహా ):** ఈనెల 8 నుండి నిర్వహించనున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామంలో కామేపల్లి పోలీస్ స్టేషన్ నందు మంగళవారం పండితాపురం గ్రామానికి చెందిన రాజకీయ నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కళ్యాణ వేడుకలు రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా నిర్వహించాలని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఘర్షణలకు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2000 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు వివిధ కేసుల్లో ఉన్న వ్యక్తులు చిన్న అలజడి సృష్టించిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్సై సాయికుమార్, పోలీస్ సిబ్బంది, పండితాపురం గ్రామానికి చెందిన రాజకీయ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియూ హర్షం

**మహా భద్రాచలం:** వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పిఆర్టియు టిఎస్ అధికారిక అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని హర్షిస్తూ మంగళవారం భద్రాచలంలో పిఆర్టియు సంఘ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించి, స్వీట్స్ పంచి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పి ఆర్ టి యూ రాష్ట్ర నాయకులు ధనుకొండ శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, సీతారామ్,మండలం బాధ్యులు కృష్ణ, రామ కృష్ణ, వెంకటేష్, దగ్గుపల్లి శ్రీనివాస్, పటేల్, పాల్గొన్నారు.




## ఇసుక తరలిస్తున్న ట్రాక్టరు సీజ్

**బోనకల్,మార్చి 4, మహా:** మండల పరిధిలో కలకోట వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను తాహసిల్దార్ తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు.వివరాల్లోకి వెళ్తే విశ్వసనీయ సమాచారం మేరకు కలకోట వాగు నుంచి, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తోలుతున్న ట్రాక్టర్ ను మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అదుపులోకి తీసుకున్నారు.ట్రాక్టర్ నెంబర్. టియస్-04-యుడి-2396(త్రివేణి తండ్రి పుల్లయ్య) కు ఏటువంటి అనుమతులు లేకపోవడంతో,ట్రాక్టర్ ను సీజ్ చేసి తన కార్యాలయానికి తరలించారు,ట్రాక్టర్ యజమానికి నిబంధనల ప్రకారం రూ.5000/- జరిమాన విధించినట్లు తెలిపారు.ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

